ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

3.8.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 58 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

## బిజెపికి అనుకూలంగా ఈసీ పనితీరు

### దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి

- అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్



**న్యూఢిల్లీ :** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు.

మిగతా 2 లో



# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

## వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి.

.. వివరాలు 4లో

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు



- కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి..
- డిప్యూటీ సిఎం భట్టి సంచలన వ్యాఖ్యలు

02



# రేవణ్ణకు జీవిత ఖైదు

ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

.. వివరాలు 4లో



03

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో రైతు కమిషన్ భేటీ

- చెరువులు, కుంటల పరిరక్షణపై చర్చించిన కమిషన్.
- రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు
- సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్
- సమగ్ర పాలసీ తోనే చెరువులు, కుంటల అభివృద్ధి: ఉత్తమ్



# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బీసీల కోటాకు గండి
- కేంద్రం, బీజేపీపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బీసీలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బీజేపీ నేతల డిమాండ్

03

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ :** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవ లు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవ లను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పా టు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, స మాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2 లో

పార్లమెంట్ సాక్షిగా యూరియాపై

# తప్పుడు లెక్కలు

## ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే

- ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు
- కేంద్రమంత్రి అనుప్రియాకు మంత్రి తుమ్మల లేఖ



02

పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు-లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.



# ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- యువత పెడదోవ పట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

04

ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించా ల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు.



# మంత్రి కొండాకు కోర్టు షాక్

కేటీఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

.. వివరాలు 2లో



# రేపు తెలంగాణ క్యాబినెట్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు

.. వివరాలు 2లో

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..



# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం



ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# దళితులు, ఆదివాసీల సంక్షేమానికి కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 2 :** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం



కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# రేపు తెలంగాణ క్యాబినెట్

**హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణ క్యాబినెట్ సమావేశం సోమవారం జరుగనున్నది. మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియట్ లోని ఆరో అంతస్తులో భేటీ కానున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలియజేశారు. ఈ మేరకు ఆయన పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు తమతమ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తన ప్రకటనలో ఆదేశించారు.

# మంత్రి కొండా కోర్టు షాక్

**కేటీఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్ట్ 2:** మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

**మిగులు జలాల గురించి అప్పడే ఎలా తేలుస్తారు**

**కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు**



**కొల్లాపూర్, ఆగస్ట్ 2 :** బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న నితిన్ గడ్కరీ



**తిరుమల,ఆగస్ట్2:** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.

# పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు


**ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే**

**ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు**

**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్, ఆగస్ట్ 2:** పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు-లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.




# అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**

**పెద్దపల్లి,ఆగస్ట్ 2 :** మంథని నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. శనివారం మంథనిలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య ప్రకటనలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి గుర్తుచేశారు. మంథని అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు, త్వరలో మంథనిలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు-చేయనున్నట్లు- తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం ఇప్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 3 ఆగస్టు 2025 హైదరాబాద్


# కాళేశ్వరం కేసులో కేసీఆర్ పక్కా దోషి

- కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా చేసిన కేసీఆర్
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్



**సంగారెడ్డి, ఆగస్ట్ 2:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బీసీల కోటాకు గండి
- కేంద్రం, బీజేపీపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బీసీలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బీజేపీ నేతల డిమాండ్



**హైదరాబాద్, ఆగస్ట్ 2:** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20 శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్‌లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.



# యువతను క్రీడల వైపు మళ్లిస్తున్నాం

## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం

## క్రీడల యువజన సర్వీసుల మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 2:** యువతను క్రీడల వైపు మళ్లిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వాహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, వైస్ ఛైర్మన్, ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్పీకర్



**వికారాబాద్, ఆగస్టు 2 :** తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని వస్తుండగా, అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించారు. వెంటనే కాన్వాయ్ ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అంబులెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశించారు. ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి కాన్వాయ్ ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి గారిని ప్రశంసించారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ



## రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్ట్ 2:** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి, పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు




**వారణాసి, ఆగస్ట్ 2:** భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మ-రోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# ఎదురుదాడితో అక్రమాలను దాచలేము!

సంపాదకీయం

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్నెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది. అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# మోడీ తదితరుల పేర్లు చెప్పాలని ఒత్తిడి

## మాలేగావ్ కేసులో నిర్దోషి ప్రజ్ఞా ఠాకూర్



**భోపాల్, ఆగస్ట్ 2:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. భాజపా సీనియర్ నాయకుడు రామ్ మాధవ్ సహా పలువురి పేర్లు చెప్పాలని వారు నాపై ఒత్తిడి తెచ్చారు. నన్ను హింసించారు. నన్ను ఆసుపత్రిలో అక్రమంగా నిర్బంధించారు. నేను గుజరాత్‌లో నివసించడం వల్ల ప్రధాని మోదీ పేరు కూడా చెప్పించాలని చూశారు. నేను అబద్ధాలు చెప్పాలని వారు ప్రయత్నించారు. అవి అబద్ధాలు కావడంతో నేను ఎవరి పేరు చెప్పలేదని ప్రజ్ఞ మీడియాతో మాట్లాడారు. మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీ-ఎస్ అధికారి మహబూబ్ ముజావ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన సంగతి తెలిసిందే. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- చెప్పారు. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందితో పాటు- రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది. ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవు అని తీర్పు వెలువరించింది.

# అత్యాచారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

## పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం

## ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

**బెంగళూరు, ఆగస్ట్ 2 :** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొనసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.





# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

## వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

**వారణాసి, ఆగస్ట్ 2:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదు-పాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.



ఓ వ్యాపారికి అమ్మివేయబడ్డ 2600 గజాల పార్క్ స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడ

# ఇదో టైప్ రియల్ చీటింగ్!

10 శాతం పార్క్ కిచ్చిన స్థలం 'అక్రమ-విక్రయం'

స్కూల్-గ్రౌండ్ కిచ్చిన స్థలంలో 'అక్రమ-నిర్మాణం'

ఆ స్థలంలో 'ఇంటి నిర్మాణం' ఐనంక ఆర్నెల్లకు బయటపడ్డ మోసం

ఆ స్థలం వెనక్కి తీసుకోమంటే.. మరొకరికి అంటగంటిన 'రియల్ వ్యాపారి'

రూ.25 లక్షలు నష్టపోయిన బాధితుడు

డబ్బులడిగితే 'నీ-దిక్కున్నచోట' చెప్పుకోమని బెదిరింపులు

తనకు 'పార్క్ స్థలం' అమ్మారని బాధితుడు కోర్టుకు

మరో ఇద్దరు 'బడా వ్యాపారులకూ..' ఇదే రీతిన 'అమ్మకం'





## కిషన్ రావు పల్లె-'బృందావనం టౌన్ షిప్'లో వెలుగుచూసిన వైనం

'నమ్మేవాడుంటే.. నరకాన్ని కూడా అమ్మేస్తారీ 'రియల్ ఎస్టేట్ వ్యాపారులు'.! నిబంధనల ప్రకారం 'లే-ఔట్' చేసిన 'వెంచర్'లో 'స్కూల్'కి.. 'ప్లే-గ్రౌండ్'కి.. 'పార్క్'కి కేటాయించిన స్థలాన్ని గుట్టుచప్పుడు కాకుండా 'ఓ ముగ్గురు'ని నమ్మించి నిండా ముంచిన వైనం 'వివాదాస్పదమైంది.ఆ ముగ్గురిలో ఒకరు తనకు మోసం జరిగిందని.. డబ్బులు వెనక్కిచ్చేయమని అడిగితే 'నీ దిక్కున్న చోట' చెప్పుకోమని సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి బెదిరించడంతో గత్యంతరం లేని బాధితుడు కోర్టు బాటపట్టిన వైనం కోరుట్లలో చర్చానీయాంశమైంది.

*- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)*

## 'పార్క్-స్థలం' ముగ్గురికి విక్రయం.!

10 శాతం కేటాయించిన 'పార్క్-స్థలాన్ని' వెంచర్ యజమాని కోరుట్ల పట్టణానికి చెందిన ఓ ముగ్గురు 'బడా వ్యాపారస్థుల'కు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేశారు. ఇందులో ఒక బడా వ్యాపారికి 2600 గజాల స్థలాన్ని అమ్మేయగా.. మరో పేరొందిన వ్యాపారికి 550 గజాలను విక్రయించారు. ఇక వీరి మధ్యనున్న 875 గజాల స్థలాన్ని ఇంకో వ్యాపారైన 'కోణార్క్ సెల్ పాయింట్' యజమాని మార్త.శివకుమార్‌కు రూ.25-30 లక్షలకు అమ్మేసి రిజిస్ట్రేషన్ కూడా చేసేశారు.

## ఇక్కడే 'ట్విస్ట్' వెలుగులోకి..

మార్త శివకుమార్ అనే వ్యాపారి తాను కొనుగోలు చేసిన తన 875 గజాల స్థలంలో మరో రూ.30 లక్షలు వెచ్చించి 'ఇంటి నిర్మాణం' కూడా చేసుకున్నారు. అయితే.. తాను కొనుక్కుని.. నిర్మాణం చేసుకున్న స్థలం 'పార్క్' కోసం కేటాయించబడిందని 6 నెలల తర్వాత తెలిసి లబోదిబోమంటున్నారు. దాదాపు తనకు రూ.55 లక్షల వరకు నష్టం జరిగిందని 'వెంచర్' యజమాని 'పోకతోటి.మధు అలియాస్ పల్లె జలపతి' దగ్గరకు వెళ్లి శివకుమార్ నిలదీశారు.'పార్క్' కోసం కేటాయించబడిన స్థలాన్ని తనకెందుకు విక్రయించారని వాదనకు దిగారు. అందులో ఇంటి నిర్మాణం కూడా చేసుకున్నానని వాపోయారు. తనకు జరిగిన నష్టానికి బాధ్యత వహించి తన డబ్బుకు సరిపడా వేరే స్థలాన్ని ఇవ్వాలని కోరారు.దానికి ఇంకో చోట స్థలం ఇచ్చుడు కానీ .. తీసుకున్న డబ్బులు కానీ.. వాపస్ ఇచ్చుడు కుదరదని తేల్చి చెప్పేయడతో గొడవకు దారితీసింది. కాగా..ఒక మార్గంగా వేరే 'కస్టమర్'కి అతని స్థలాన్ని..కట్టుకున్న నిర్మాణంతో సహా అమ్మేసి వచ్చిన డబ్బులు ఇస్తామని ఒప్పుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం 'మరో బకరా'ను వెదికి.. 'ఇంటి నిర్మాణం'తో సహా అతనికి అంటగట్టారు. అలా వచ్చిన సొమ్ము నుంచి శివకుమార్‌కు రూ.25 లక్షల వరకు తిరిగి ఇచ్చారు. మిగిలిన డబ్బులు ఇవ్వమంటే.. ఇవ్వను..లేవు..నీ-దిక్కున్నచోట చెప్పుకోమని రెండు ఏళ్ల నుంచి సతాయిస్తున్నాడని శివకుమార్ కోర్టు తలుపుతట్టారు. తనకు జరిగిన నష్టానికి 'వేరే చోట' స్థలం ఇవ్వమంటే 'మరో కస్టమర్'ను బలిచేశాడే గానీ.. డబ్బు ఇవ్వలేదని శివకుమార్ పేర్కొంటున్నారు.'పార్క్' కేటాయించిన స్థలాన్ని.. 'అమాయక కస్టమర్'లకు ఎలా విక్రయిస్తారని ఆయన ప్రశ్నిస్తున్నారు. తనతో పాటు మరో ఇద్దరు 'బడా వ్యాపారస్థుల'కు కూడా ఇదే పద్ధతిన విక్రయించాడని శివకుమార్ పేర్కొంటున్నారు.



550 గజాల పార్క్ స్థలాన్ని కొనుక్కున్న మరో వ్యాపారి

మార్త శివకుమార్ అనే వ్యాపారికి అమ్మివేయబడ్డ పార్క్ స్థలంలో నిర్మించిన గృహం



## అదెక్కడంటే?

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావు పల్లె 'బృందావనం టౌన్ షిప్'లో వెలుగు చూసిన ఈ 'ఛీటింగ్' యవ్వారం బయటకు పొక్కడంతో అందులో ప్లాట్లు కొన్నవాళ్లంతా 'రీ-చెక్' చేసుకునే పనిలోపడ్డారని తెలిసింది.కిషన్ రావు పల్లె-'బృందావనం టౌన్ షిప్'లో సర్వే నెంబర్‌లు 1171, 1173, 1174, 1175, 1176, 1190, 1217లలో ఉన్న దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంలో వేసిన ఈ వెంచర్‌లో సుమారు 375 వరకు 'లే- ఔట్' ప్రకారం 'ప్లాట్లు' అమ్మకానికి పెట్టారు. ఇందులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్‌లో 10 శాతం భూమిని 'స్కూల్'కి.. 'ప్లే-గ్రౌండ్'కి.. ఓ 5000 గజాలు.. 'పార్క్'కి 1171 సర్వే నెంబర్‌లో 4000 చిల్లర గజాల స్థలాన్ని కేటాయించారు.

## స్కూల్ 'ప్లే-గ్రౌండ్'లో నూ నిర్మాణం.!

ఇదే విధంగా.. 'స్కూల్'కి.. 'ప్లే-గ్రౌండ్'కి కూడా 10 శాతం అంటే దాదాపు 5000 గజాల స్థలాన్ని కేటాయించారు. కాగా..ఆ భూమిని ఇంకా ఎవరికీ అమ్మకున్నా.. అందులో తానే ఒక నిర్మాణాన్ని చేపట్టారు. ఎవరైనా 'కొత్త బకరా కస్టమర్' వస్తే.. దాన్నీ అమ్మేయడానికి 'వెంచర్-యజమాని' రెడీగా ఉన్నట్లు సమాచారం.! ఇలా ప్రభుత్వానికి 10 శాతం కింద కేటాయించబడ్డ భూమి విలువ ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఎంత హీన పక్షం రేటు లెక్కగట్టినా రూ.3 కోట్ల పైనే ఉ ంటుందంటున్నారు.





పార్క్.. స్కూల్.. ప్లే-గ్రౌండ్ లకు స్థలం కేటాయించిన వెంచర్ మ్యాప్

## ఇంతకూ రెవెన్యూ 'అధికారులు'-ఏం చేస్తున్నట్టు?

10 శాతం కేటాయించిన స్థలాన్ని గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసుకుని..కోట్ల రూపాయలతో జేబులు నింపుకుంటున్న సదరు 'రియల్ వ్యాపారి'పై చర్యలు ఎందుకు తీసుకోలేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ స్థలాన్ని అమ్ముకునేందుకు 'రెవెన్యూ అధికారుల' జేబులు నింపినందువల్లే..'హ్యాండోవర్' చేసుకోవాల్సిన వాళ్లే ఎందుకు 'సైలెంటై-పోయారన్న' వాదనలు వినిపిస్తున్నాయి. ఇంత రాద్ధాంతం జరుగుతోంటే 'రెవెన్యు అధికారులు-ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తమ కుర్చీలను వదిలి 'బృందావనం టౌన్ షిప్'లో జరుగుతున్న అక్రమాలను వెలికితీస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు.'వెంచర్'ను ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించి తమ వెంచర్‌లో కలిపేసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకూ అధికారులు కదులుతారా.? 'పార్క్' స్థలం.. స్కూల్ ప్లే గ్రౌండ్ స్థలం వెనక్కి వచ్చేనా.? ఆ స్థలాన్ని కొన్న 'కాస్ట్ లీ-కస్టమర్ల' పరిస్థితి ఏంటో కాలమే చెప్పాలి.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# త్వరలో క్యూలైన్లోనే శ్రీవాణి టికెట్ల వివరాల నమోదు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో త్వరలోనే పూర్తిస్థాయిలో మార్పులు తెచ్చేందుకు టీటీడీ చర్యలు తీసుకోనుంది. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం వచ్చే కుటుం బంలోని ఓ వ్యక్తి ఫొటో, ఫోన్ నంబర్ను క్యూ లైన్ లోనే సిబ్బంది క్యాప్చర్ చేసి అతని మొబైల్ కు ఓ లింకును పంపుతారు. ఆ లింకు పొందిన భక్తులు శ్రీవాణి టికెట్ల కోసం తనతోపాటు కుటుంబ సభ్యుల వివరాలను అందులోనే నమోదు చేసి నగదును డిజిటల్ విధానంలో చెల్లిస్తారు. క్యూలైన్లో ఉండగానే భక్తులు ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం టికెట్లు జారీచేసే సిబ్బంది భక్తుల ఫొటో తీసుకుని శ్రీవాణి టికెట్లు జారీ చేస్తారు. దీంతో భక్తులు తమ వివరాల నమోదు, నగదు చెల్లింపునకు పట్టే సమయం పూర్తిగా తగ్గి పోతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం శ్రీవాణి టికెట్ జారీకి ఒకటిన్నర నిమిషం పడుతుండగా.. కొత్త విధానం అమల్లోకి వస్తే 15 సెకన్లలోనే టికెట్లు జారీ అవుతాయి. మరోవైపు, శ్రీవాణి దర్శన టికెట్లు పొందిన భక్తులకు 12 గంటల సమయానికే గదుల కేటాయింపునకు గల అవకాశాలను టీటీడీ పరిశీలిస్తోంది.

# ఫేక్ న్యూస్ ముఠాను వెంటనే అరెస్టు చేయాలి?



**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 2 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోతప్పుడు వార్తను సృష్టిస్తూ సోషల్ మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ ప్రధాన పత్రికల పేర్లు తో వార్త ప్రచురణ అయింది అసామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాగజ్నగర్ ప్రెస్ క్లబ్ తరఫున శనివారం. కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది పాత్రికేయుల హక్కులకు భంగం కలిగించేలా ప్రధాన పత్రికల పేర్లు వాడుకుంటూ ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ తరఫున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందిస్థానిక కాగజ్ నగర్ పట్టణంలో గత మూడు నెలలుగా. ఫేక్ న్యూస్ ముఠా సోషల్ మీడియాలో తప్పుగా వార్తలు క్రియేట్ చేస్తూ హల్చల్ చేస్తున్నాయి. కొందరు సొంత లాభాల కోసం. ప్రముఖ దినపత్రికలలో ప్రచురించిన వార్తలు ఫేక్ న్యూస్ ఎడిట్ చేస్తూ పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని. ఇట్టి ముఠాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. కాగజ్నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ లో గరం-గరం

## యూరియా కోసం వేడెక్కిన రాజకీయం

## కోరుట్ల ఎమ్మెల్యే గైర్హాజరుపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** యూరియా పంపిణీ విషయంలో బీఆర్ఎస్–కాంగ్రెస్ నాయకులు పరస్పరం సవాళ్లు విసురుకోవడంతో ఒక్కసారిగా కోరుట్ల నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది.రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా విషయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు.దీంతో శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గల రైత–ువేదిక వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది రైతు వేదిక వద్ద బాహాబాహీ ఇటు కాంగ్రెస్ నాయకులు, తాము ఎలాంటి చర్చకైనా సిద్ధం అంటూ..అటు బీఆర్ఎస్ నాయకులు సైతం ఏమాత్రం తగ్గకుండా ప్రతిగా నినాదాలు చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తపూరిత వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో నిజయోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో రైతు వేదిక వద్దకు చేరుకొని చర్చలో పాల్గొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కోరుట్ల..మెట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య కొద్ది సేపు తోపులాట జరిగింది. పోలీసులు ఇరుపక్షాల నాయకులకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. గ్రామంలోని బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు వెనుదిరిగారు.యూరియాకు–జింక్ బస్తాకు లింకెందుకు.? ఈసందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మట్లాడుతూ రైతులు యూరియా బస్తాలు రెండు కొనుగోలు చేయాలంటే ఒక జింక్ బస్తాను కొనాలనే నిబంధనను కాంగ్రెస్ ప్రభుత్వం విధించడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ హయాం లోనే మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ మూతపడిందని.. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎమ్మెల్యే ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.గత ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తాను ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల్లో ఫ్యాక్టరీ తెరిపిస్తాని హామీనిచ్చి చెరుకురైతులను అంగం చేశాడని ఆరోపించారు.కాగా..గత కొద్దికాలంగా కోరుట్ల నియోజకవర్గంలో 'జువ్వాడి వర్గానికి–ఎమ్మెల్యే కల్వకుంట్ల వర్గానికి మధ్య 'పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే' స్థాయిలో విభేదాలు తలెత్తాయి.ఈ నేపథ్యంలో శనివారం నాటి 'యూరియా పంపిణీ'పై విసురుకున్న సవాళ్ల ఉదంతం ఆ పచ్చగడ్డి పై పెట్రోల్ పోసినట్లైంది.!

# బనకచర్ల ప్రాజెక్టు పై బిఆర్ స్ నేతల తప్పుడు ప్రచారాలు


- తెలంగాణ వ్యతిరేకించిన జగన్ ఎలా స్నేహితుడయ్యాడు
- తెలుగుదేశం పార్టీపై తప్పుడు ప్రచారాలు ఎందుకు
- కందుకూరి నరేష్. టిడిపి పరకాల నియోజకవర్గం బాధ్యులు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలం కామారం వారి నివాస గృహం నందు ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, కందుకూరి నరేష్ మాట్లాడుతూ మా–జీముఖ్యమంత్రికెసీఆర్ అయిన కుమారుడు కెటిఆర్, అల్లుడు హరీశ్ రావులు బనకచెర్ల ప్రాజెక్టును ముందుపెట్టి ప్రాంతీయవిభేదాలుసృష్టించి తెలంగాణ లో తెలుగుదేశం ఎదగరాదనె దురుద్దేశంతో పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.బనకచెర్ల ప్రాజెక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించినంక ఎవరికిరావసిన వాట వారికి రానప్పుడు మాట్లాడాలి తప్ప పనికట్టుకోని ప్రతిరోజు చెప్పిన అంశం పైనే పలుమార్లు అబద్ధాలు ప్రచారం చెయ్యటం కెసిఆర్ కుటుంబానికి తగదని తెలిపారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వెతిరేకంగా పార్లమెంటులో ప్లకార్డులు పట్టుకొన్న జగన్ స్నేహితుడు అయ్యాడు,కెసీఆర్ కు టిక్కెట్ ఇచ్చి ఓట్లు వెసి గెలిపించిన తెలుగుదేశం పార్టీ శత్రువు అయిందని అన్నారు.కెసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రతనాల శీమనుచెస్తానని,రెండు రాష్ట్రాలు కత్తులు దూయటం అవసరం లేదనికరచాలనంకావాలని , భేషజాలు కు పోకుండా పెద్దన్న పాత్ర పోషిస్తానని అప్పుడు ప్రగతి భవన్లో ఇరువురు ముఖ్యమంత్రులు కడికాలు పెట్టి నెడు ఎడమ కాలును చూపుతున్నారని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి,క్రిష్ణా నదుల నుండి ప్రతి ఎటా దాదాపు 3000 టీఎంసీల ల నీరు వృథాగా సముద్రం పాలవుతోంది అని ,ఆనాడు రిడిజైనింగ్ పెరుతో ఇంజనీరు అవతారమెత్తిన కెసీఆర్ నెడు ప్రజలకు ఎమి సమాదానం చెపుతారని అన్నారు.అబివృద్దిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్ష ను వెల్లడించారు.తెలుగుదేశం పార్టీ ఎదుగుతే తన పార్టీకి మనుగడ కష్టమని కెసీఆర్ ఓర్వలేక, చంద్రబాబు నాయుడు పైన,తెలుగు దేశం పార్టీ పైన ఆంధ్రపార్టీ అని చెబుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నారని, ఇలాంటి అనాలోచిత చర్యలను మీము తీవ్రంగా ఖండిస్తునాం అని తెలిపారు.

# ఇచ్చిన మాట పై కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

- బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం
- ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు




**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల జిల్లా) ఆగస్టు 02 :** అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని ,రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సు–ఖీభవ – పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముందుగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రకాశం జిల్లా దర్శి లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని నేడు నుండి అమలు చేస్తున్నామని తెలిపారు .ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ. 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు.మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2 వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలు జత చేసి మొత్తం ఏడు వేలను రైతుల ఖాతాల్లో వేశాం. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటికే ఈ పథకం కోసం 2,342 కోట్ల రూపాయాలను ఇప్పటికే విడుదల చేశాం.ఎవరికైనా సందేహం ఉంటే 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.బాపట్ల నియోజకవర్గం లో 18,385 మంది రైతులకు 12.39 కోట్ల రూపాయలు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ. అందుకే పార్టీ జెండా లోనే నాగలి గుర్తు ఉంటుందని అన్నారు.90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ అందిస్తున్నాం. యంత్ర పరికరాలు సబ్సీడీతో ఇచ్చాం. రైతు రథాలను ఇచ్చాం. కానీ గత ప్రభుత్వం వీటన్నింటినీ రద్దు చేసింది. రైతులకు పెట్టుబడి సహాయం కింద 12,500 ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం కేవలం 7,500 మాత్రమే ఇచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ధాన్యం డబ్బులు కోసం రైతులు రొడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సి వచ్చింది.కానీ కూటమి ప్రభుత్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం. గత వైసీపీ ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 1,674 కోట్లను కూడా చెల్లించింది.రాష్ట్ర చరిత్రలోనే 18 ఏళ్ల తర్వాత మొదటిసారి ప్రాజెక్టులన్నీ జులై నెల నాటికే నిండిపోయాయి.సాగునీటి ప్రాజెక్టుల న్నింటినీ యుద్ద ప్రాతిపాదికన కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు.ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నార–.కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ వారికి 3,826 కోట్ల రూపాయల రుణాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.మామిడి, బర్లీ పొగాకు, కోకో, కొబ్బరి, పొగాకు, మిర్చి, టమాటో ఉత్పత్తుల ధరలు పడిపోయి నప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే మార్కెట్లో జోక్యం చేసుకొని రైతులు నష్ట పోకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.వ్యవసాయంలో డ్రోన్లను ఉపయోగించి రైతులకు ఖర్చు తగ్గించే పని చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటీ కిషోర్ బాబు మరియు అధికారులు రైతులు తెలుగుదేశం జనసేన బిజెపినాయకులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సార్ డిజిలో ఎల్లో, ఫ్రెండ్‌షిప్‌డే

**ప్రజానావ, కరీంనగర్:** స్థానిక అశోక్‌నగర్‌లోని ఎస్సార్‌డిజి స్కూల్‌లో శనివారం ఎల్లో, ఫ్రెండ్ షిప్‌డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు కట్టుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు కలర్స్‌పై అవగాహన పెంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సార్‌స్కూల్స్ జోనల్ ఇన్‌చార్జి శశిధర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కలర్స్‌పై అవగాహన పెంచడానికి, అవి మన చుట్టూ ఉన్న ప్రకృతిలో ఎక్కడ ఉంటాయో అవగాహన కల్పించారన్నారు. స్నేహితుల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థుల్లో పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ కలర్స్ గురించి ఆసక్తి ఎక్కువగా ఉంటుందని, అందుకే వారికి కలర్స్ గురించి వివరించేందుకు ఎల్లో డే నిర్వహించామన్నారు. సృష్టితో ఫ్రెండ్‌కు ఉన్న గొప్పతనం చెప్పలేనిదని, వారికి చిన్నప్పటి నుంచే అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ






## క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి

### చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి

### యువత పెడదోవ పట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం

### తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్‌కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు. మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు. చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

# ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనత

## చరిత్ర సృష్టించిన మహమ్మద్ సిరాజ్



టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనతను అందుకున్న భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జస్‌ప్రీత్ బుమ్రా రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా సిరాజ్(4/86) ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా వకార్ యూనిస్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక నాలుగు వికెట్ల ఘనతను అందుకున్న ఆసియా బౌలర్‌గా కూడా నిలిచాడు. వకార్ యూనిస్ ఇంగ్లండ్ గడ్డపై 6 సార్లు నాలుగు వికెట్ల ఘనతను అందుకున్నాడు. సిరాజ్ ఐదు సార్లు నాలుగు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా నాలుగు సార్లు నాలుగు వికెట్ల ఘనతను సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయి అందుకున్న సిరాజ్.. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 118 వికెట్లు తీసిన సిరాజ్.. వన్డేల్లో 71, టీ20ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 203 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ 201 వికెట్ల రికార్డ్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 46 వికెట్లు తీసిన సచిన్.. వన్డేల్లో 154, టీ20ల్లో ఓ వికెట్ పడగొట్టాడు. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ కీలక వికెట్లు పడగొట్టాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్‌లను పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు సిరాజ్ 9 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన ఏకైక పేస్ బౌలర్ కూడా సిరాజే. ఇంగ్లండ్ తరఫున క్రిస్ వోక్స్ ఐదు టెస్ట్‌లు ఆడగా.. చివరి మ్యాచ్ మధ్యలోనే గాయంతో దూరమయ్యాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.

## సచిన్ రికార్డును బద్దలు కొట్టిన జో రూట్

ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు. ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. ఓవల్ పిచ్ బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు, కాబట్టి జో రూట్‌కు రికీ పాంటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి ఇది ఒక మంచి అవకాశం. అతను గనుక రెండో ఇన్నింగ్స్‌లో కూడా రాణిస్తే, టెస్ట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు అతని పేరు మీద నమోదు అవుతుంది.

# 2025 ఆసియా కప్‌లో బుమ్రా ఆడటం కష్టమే




భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్‌కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు. వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.



# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

### రిలేషన్‌షిప్‌లో కాంప్రమైజ్ అవ్వడం చాలా ముఖ్యం

### విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్

టీమ్ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు. "వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం""మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైజ్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కొపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్‌గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు" 'కెరీర్‌లోపై సీరియస్‌గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్‌లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్‌లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్‌షిప్ కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు. అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్ తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్?తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.

# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు



71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.



## ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.



## చెప్పు తెగుద్ది..
### అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు-చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది
### కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు-ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు. ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

## దూసుకుపోతున్న సైయారా మూవీ
### సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి



అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమంలో భాగంగా 56 మంది బాలలకు విముక్తి.
- బాలలను పనిలో పెట్టుకున్న 20 మందిపై కేసులు నమోదు.
- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణపేట ఆగస్టు 2 :**బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, ఇటుక బట్టీలలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది అని. దానిలో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమం జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ టీం లు ఏర్పాటు చేసి జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 56 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. అందులో 48 బాలురు, 08 మంది బాలికలను పట్టుకొగా అందులో 16 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారు. మొత్తం 20 కేసులు నమోదు చేయడం జరిగిందని బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు మరియు తల్లిదండ్రులకు పాఠశాలలో చర్చే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని ఆది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించి, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలి వేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డయల్



100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# అనర్హత మీద గొంతుచించుకునే నైతిక అర్హత బిఆర్ఎస్‌కు లేదు

## కప్పాటి పాండురంగా రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కేసీయార్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరితే కెసిఆర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు అన్న కేసిఆర్ తాను అధికారం లోకి వచ్చాక తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్ధాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు



చివరకు సైద్ధాంతిక నిబద్ధత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు,కుట్రలు,కుంతంత్రాలు చేసారు. 2014 లో కాంగ్రెస్ తరుపున 21 మంది ఎమ్మెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు.2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను బిఆర్ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ.2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజారిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇంత అప్రజాస్వామ్యకంగా వ్యవరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నకలకూ సిద్ధం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు.అని పాండురంగా రెడ్డి అన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి

# బాలాపూర్ మండల ఆఫీసులో ఏం జరుగుతుంది

- ఎంక్వయిరీకి ఒకరు.. అప్రోడ్ మరొక్కరు
- అయోమయంలో జల్ పల్లి మున్సిపల్ వార్డు ఆఫీసర్లు.. మరియు ఆందోళనకు గురవుతున్న పేద ప్రజలు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము జల్ పల్లి మున్సిపాలిటీలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డు లేని పేద ప్రజలకు రేషన్ ఉండాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి రేషన్ తో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఉండాలని నిర్ణయానికి కట్టుబడి ఆఫీసర్ల సహాయంతో ప్రతి వార్డులలో తిరిగి ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరడంతో ప్రతిరోజు ప్రతి వార్డులలో తిరిగి ఎంక్వయిరీ చేస్తూ అప్లికేషన్ ఫామ్స్ బాలాపూర్ మండల్ ఆఫీస్ మరియు రెవెన్యూ ఆఫీస్ పంపియగా ఇవి చెల్లవు అని మళ్లీ పంపడంతో ప్రజలు వార్డు ఆఫీసర్లు ఆందోళనకు గురవుతున్నారు వార్డు ఆఫీసర్లు మాట్లాడుతూ ఎంక్వయిరీ ఒకరు అప్లోడ్ మరొక్కరు చేయడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఇప్పటికైనా మండల రెవెన్యూ



తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ ఇలాంటి పరిస్థితిపై చర్య తీసుకుని ఎంక్వయిరీ అప్లోడ్ ఒక్కరికే అప్పగించాలని వార్డు ఆఫీసర్లు కోరుతున్నారు.. ఆఫీసర్ వెంకటపతి, లోకేష్, శ్రీనివాస్, సంతోష్, సుదర్శన్, విజ్ఞప్తి చేశారు

# క్రీడా విధాన ప్రణాళికను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



- సీఎం , మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో క్రీడారంగానికి మంచి రోజులు

**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 2, :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నత స్థాయిలో నిలబట్టే దిశగా తెలంగాణ క్రీడా విధాన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్పోర్ట్స్ పాలసీపై క్రీడాకారులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ మక్తల్ నియోజకవర్గం లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ నూతన క్రీడా విధానంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పూర్వపు ఉమ్మడి జిల్లాలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో మినీ స్టేడియాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలను రచించింది. సామాజిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసి యువతలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టనున్నారు.తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా వివిధ క్రీడల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, యువతకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గం దిశగా చర్యలు చేపట్టనున్నారు. షూటింగ్ ఇతర అంశాల్లో భాగంగా స్పోర్ట్స్ అండ్ క్లేవ్ లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, అనిల్ కుంబ్లే లాంటి క్రీడాకారులతో చర్చించి క్రీడారంగం ఎదుగుదలకు పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్ లాంటి మెగా ఈవెంట్లలో క్రీడాకారులు పథకాలు సాధించే దిశగా క్రీడా పాలసీని తయారు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద క్రీడాకారులు సైతం అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొనే విధంగా వారికి సరైన మౌలిక సదుపాయాలు కల్పించి, అర్హులైన క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పించి వారిని పథకాలు సాధించే దిశగా తయారు చేయాలన్నదే తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా మాజీ ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు, శాలం, ఫయాజ్ , నాయకులు వాకిటి శ్యామ్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, శంషొద్దీన్, అఫ్రోజ్, మెకానిక్ రాము, మహమ్మద్ రఫ్, నీల గౌడ్ ఆనంద్, గుంతలి శివకుమార్, బ్యాగరి సురేష్, బహదూర్, సురేష్ గౌడ్, ముసలాయిపల్లి నాగరాజ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచి నీటి బోరు ప్రారంభం

## పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 2, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఏలిగండ్ల గ్రామంలో మంచినీటి బోరును నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. అనంతరం ఎలిగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల గ్రామస్తుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, సురేందర్ గౌడ్ ,మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి, రాఘవేంద్ర, ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ రవికుమార్, గోవర్ధన్, ఎలిగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న రాయుడు, ఆనంద్ కుమార్, హనుమంతు అనిల్, నబి, చిన్న బాలు, సుదర్శన్ గౌడ్, రాజు, ఎల్ల గౌడ్ చినరాయుడు, రజాక్, వెంకటయ్య గౌడ్, మరికల్ పంచాయతీ కార్యదర్శి భువనేశ్వరి, ఎల్, హరికృష్ణ, కుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సాయం కోసం ఎదురుచూపు



**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి గ్రామంలోని కొత్తగూడెం నిరుపేద కుటుంబానికి చెందిన రొడ్డ జ్యోతి(35)కొన్ని రోజుల క్రితం డెంగ్యూ జ్వరం రావడంతో మంచిర్యాలలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయగా బాడీ ఇన్ఫెక్షన్ వాళ్ళ డాక్టర్లు వెంటిలేటరు మీద పెట్టారు.దీంతో జ్యోతికి ఆసుపత్రిలో చికిత్స కొరకు డబ్బులు లేక బాధపడుతున్నారు.జ్యోతికి భర్త నలుగురు కూతుళ్ళు ఉన్నారు.ఆసుపత్రిలో వైద్యానికి అయ్యే ఖర్చులు లేక దయనీయ పరిస్థితులో దాతల సాయం కోసం ఎదురుచూస్తుంది.దాతలు క్రింది ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 8501907422/ 8688801958 చేయండి అని వేడుకుంటున్నారు.

# ధ్యాన మనోప్రస్థానం ప్రచార కార్యదీక్ష

## బండ్లగూడజాంగిర్,ఆధ్వర్యంలో.. ధ్యాన మన ప్రస్థానం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామం పరిధిలోని గుమ్మడవెల్లి తండాలోఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సైంట్ శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వస్ఫూర్తి వారిదివ్య ఆశీస్సులతో 01 ఆగష్టు, శుక్ర వారం సాయంత్రం గుమ్మడవెల్లి తాండా నందు శ్రీ మోతీలాల్ సహకారంతో, సైన్స్ యూనివర్స్, ధ్యానమనోప్రస్థానమ్, బండ్లగూడజాగీర్, ఆధ్వర్యంలో "ధ్యానమనోప్రస్థాన ప్రచార కార్యదీక్ష" నిర్వహించడం జరిగింది. సుమారు 80 మంది తాండా ప్రజలకు ప్రస్థాన ధ్యాన విధానాన్ని నేర్పించారు. కార్యక్రమము అనంతరం భక్తులు ప్రసాదములు స్వీకరించి గురువిశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులు పొందినారు.

# గీతా కార్మికుడుకి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామానికి బిసవేణి నారాయణ గౌడ్ వయసు (50) సంవత్సరాలు రోజువారి వృత్తిలో భాగంగా శనివారం ఉదయం పది గంటలకు సమయంలో ఈత చెట్టు ఎక్కి కళ్ళు తీస్తున్న క్రమంలో మోకు తెగి కింద పడటం వలన తీవ్ర గాయాలు అయి దెబ్బలు తగిలాయి అనంతరం జగిత్యాల సివిల్ హాస్పిటల్ కి హుటా హుటిగా తరలించిన కుటుంబ సభ్యులు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# పేదలకు సన్నబియ్యంతో కడుపునిండా భోజనం

- ఈనెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ- కెఎల్ఆర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు. బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి. అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి. మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు... రేషన్ కార్డుల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వవలసిందే



- కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్
- 10 శాతం ముస్లింల రిజర్వేషన్ తొలగించాల్సిందే
- ధర్నా చౌక్ ధర్నాలో పాల్గొన్న సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చి క్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్.. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున.. బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు.. హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు. అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మార్గదర్శకుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

- బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయండి- కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నగరంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పురోగతిపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సెక్టోరల్ ఆఫీసర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు అందరూ బంగారు కుటుంబాలను స్వయంగా పరిశీలించి వారి స్థితి గతులను పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా సచివాలయ పరిధిలో కూడా సెక్రెటరీ లు పూర్తి స్థాయిలో ఇన్వాల్వ్ అయ్యి పి4 సర్వే పూర్తి చేయాలని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఏవైనా పొరపాట్లు జరిగితే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి జాగృతి సేన ముఖ్య కార్యకర్తల సమావేశం



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 2:** నారాయణ పేట జిల్లా కేంద్రం లో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా విభాగం నాయకులు ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టడానికి బదులు పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే బీసీ రిజర్వేషన్లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగేదని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ సూచించారు. స్థానికసంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అంశంపై అన్ని రాజకీయ పార్టీలు దూకుడుగా పోటాపోటీగా దీక్షలు, ధర్నాలు చేపడుతున్నాయి కానీ, ఆయా పార్టీ ల లోక్ సభ,రాజ్యసభ సభ్యులు ప్రస్తుతం నడుస్తున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఎందుకు చర్చ లేవనెత్తడం లేదని ప్రశ్నించారు,, ధర్నా లు చేపట్టి మేము బీసీల పక్షపాతమని మొసలి కన్నీరు కారిస్తే సరిపోదని, 42శాతం రిజర్వేషన్ అమలు కై అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటును ముట్టడి కార్యక్రమాలు చేపట్టి రిజర్వేషన్ల పెంపకం కేంద్రాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. బీసీ నినాదం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే కాలం చెల్లిపోయిందని బీసీల భావోద్వేగాలతో చెలగాటమాడే రాజకీయ పార్టీలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పుట్టగతులుండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక మరికల్ మండల అధ్యక్షులు పోలేమాని శ్రీనివాస్ ముదిరాజ్,దామరగిద్ద మండల అధ్యక్షులు గజలప్ప, దత్తు,మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలగా ఎంపిక



**నేటి సాక్షి ప్రతినిధి బుగ్గారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన కుటుంబాల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం సాగించాలని ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం బెస్ట్ అవైలబుల్ పాఠశాల దీనిలో భాగంగా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఎంపిక కావడం జరిగింది. బెస్ట్ అవైలబుల్ పాఠశాలగా ఎంపికైనట్లు శనివారం రోజు జిల్లా విద్యాధికారి రామ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నక్కరాజు కరస్పాండెంట్ స్వాతి గార్లను పలువురు అభినందించారు.

## జాతీయస్థాయి క్రీడలకు ధన్వాడ విద్యార్థులు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 2 :** రాష్ట్రస్థాయి రెజ్లింగ్ అండర్ 23 విభాగంలో నారాయణపేట జిల్లా ధన్వాడ మండలానికి చెందిన నాగలక్ష్మి 55 కేజీల విభాగం బంగారు పతకం సాధించడం జరిగింది. 50 కేజీల విభాగంలో గీత బంగారు పథకం సాధించడం జరిగింది రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి ఆగస్టు 21 నుంచి 24 వరకు ఝూర□ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈ క్రీడాకారులను నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సెక్రెటరీ ఊసు రవికుమార్ డివైస్ ఓ వెంకటేష్ శెట్టి సాయినాథ్ రామకృష్ణారెడ్డి( కోశాధికారి) కోచ్ శ్రీనివాసులు అభినందించడం జరిగింది జాతీయస్థాయిలో పథకం సాధించి నారాయణపేట జిల్లాకు జాతీయస్థాయిలో పేరు తేవాలని క్రీడాకారులను అభినందించారు నారాయణపేట జిల్లాలో ధన్వాడ మండలంలో రెజ్లింగ్ హాల్ మంజూరు చేసి రెజ్లింగ్ పట్ల మక్కువ చూపిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ మేడం గారికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక మేడం గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మెట్ పెల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ పట్టణంలోని విజ్డం హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన చిదుమల్ల శాన్విక అండర్ 12 గర్ల్స్ లాంగ్ జంప్ విభాగం లో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారని వివరించారు. ఇదే పాఠశాలకు చెందిన గణపతి కళ్యాణ్ కృష్ణ అండర్ 12 బాయ్స్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి జనగాం లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను విజ్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రవిష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.


## హనుమాన్ టెంపుల్ లో భక్తుల రద్దీ



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం లో శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ దాసరి గంగాధర్ , కార్యనిర్వాహణాధికారి ముద్దం విక్రమ్ గౌడ్ లు మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పట్లు చేఆసమని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూజలు నిర్వహించాలని దేవాలయ సిబ్బందికి, అర్చకులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మునుగోటి భరత్ శర్మ, మునుగోటి సత్యనారాయణ శర్మ, దేశరాజు సంతోష్ శర్మ , కమిటీ సభ్యులు రాయిల్ల ప్రభాకర్, ఒజ్జల రాజరెడ్డి, నోముల జ్యోతి, సందేలా గణేష్, కళ్ళేడ రాజు, సిర్ప మణిదీప్, కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి,కడకుంట్ల నరేష్,బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బొమ్మకంటి నవీన్ ,బొద్దుల శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
3 ఆగస్టు 2025


# రైతుల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పెద్ద పీట



- అన్నదాతను ఆదుకోవడానికే రైతు భరోసా-మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్నదాతను ఆదుకోవడానికి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు శనివారం గంగిరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని మండల వ్యవసాయ అధికారిణి మమత తో కలిసి పార్టీ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమల్లో భాగంగా తెలుగు విడత రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు శ్రీ శక్తి పేరిట కల్పిస్తుందన్నారు కేంద్రం ఇచ్చే రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలను రైతులు ఖాతాల్లో జమ చేయునని తెలిపారు మండలంలో 4307 మంది రైతులకు 2.95 కోట్లు నిధులను రైతులు ఖాతాలో జనసేన ఉందన్నారు రైతుల ఖాతాల్లో రైతుల ఖాతాలో జమ చేయడం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపీపీ తాని కొండ కేశవులునాయుడు, జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు, పార్లమెంటు అధికార కార్యదర్శి జె డి జగన్,సీనియర్ నాయకులు కొట్టే నరసింహా రెడ్డి , కె మధుసూదన్ రెడ్డి,కొల్లం గుంట ముని రామిరెడ్డి, త్యాగరాజులు, నాయకులు కొట్టే ధనుంజయ రెడ్డి, లెక్కల మహేష్ నాయుడు, చెరుకూరి రవి ప్రసాద్,లెక్కల సురేంద్ర నాయుడు, వెంకట ప్రసాద్, సాయి ప్రసాద్ రెడ్డి,రంజిత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులను విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు

- అ ఆ లు ఏబీసీడీలు రానోల్లు ముఖ్యమంత్రులు, మంత్రులు కాలేదా?
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి** :కొందరు జర్నలిస్టులు పని పాట లేక రోడ్ల మీద తిరిగే చిల్లర వెదవలని వాళ్ళను చూస్తే దిగి పల్ల పల్ల కొట్టాలనిపిస్తాదని అ ఆ లు ఏబీసీడీలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగులో చలామణి అవుతున్నారని జర్నలిస్టులను వాడు వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం ముఖ్యమంత్రికి తగదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక 100 రోజులు అని ఏడాదిన్నర గడిచిన హామీల అమలు ఏదని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక జర్నలిస్టుల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక సాయుధ పోరాటంతోనే తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన సీతక్క మంత్రి కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం లో నిషేధం విధించిన గద్దర్ పేరిట అవార్డులు ప్రకటించవచ్చు అ ఆ లు ఏబీసీడీలు రాని టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావచ్చు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయమని ప్రశ్నించే పత్రికల మీద యూ ట్యూబ్ ఛానెళ్ల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను వెలికితీసే ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు. ప్రజల హక్కులు కాలరాయబడుతున్నపుడు ప్రశ్నించే ప్రతిఒక్కరు జర్నలిస్టేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చడానికి ప్రజల సమస్యలను ప్రతిపక్షాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే ప్రతివాడు జర్నలిస్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని అన్నారు. నైతిక విలువలతో నిజమైన వార్తలను ప్రసారం చేసే సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసి వార్తలు రాయడం మానుకోవాలని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు.చట్టసభల్లో చట్టాలు చేసేవారికే విద్యార్హతలు అవసరం లేనప్పుడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండేవారు ప్రతి ఒక్కరు జర్నలిస్టుల లాంటి వారేనని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, కోట మల్లేశం మండల నాయకులు బోగ లతీష్,అంకం అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# అద్దెదారులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న జ్రేష్ఠ విల్లాస్ సొసైటీ సభ్యులు



- చెరువుని ఎకరం కబ్జా చేసి విల్లా కట్టిన వైనం
- మాకు న్యాయం చేయాలంటూ మీడియా ముందు వాపోయిన
- విల్లాలో నివసించే దేశ్ కాంత్ రెడ్డి

**నేటి సాక్షి రాజేంద్రనగర్,(శివ కుమార్)** :రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేటలో ఉన్న జ్రేష్ఠ విల్లాస్‌లో నివసించే అద్దెదారులపై సొసైటి సభ్యులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అద్దెదారులను బెదిరిస్తూ, ప్రైవేట్ బౌన్సర్లతో అడ్డుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. ఈ క్రమంలో జరిగిన ఒక వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.వివరాల్లోకి వెళ్తే, విల్లాలో నివసించే దేశ్ కాంత్ రెడ్డి, తరచు పవర్ కట్ చేయడం, పని మనుషులను ఇంట్లోకి రాకుండా గేటు వద్ద అడ్డుకోవడం వంటి అంశాలపై సొసైటీ సభ్యులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకుడు విక్రాంత్, దేశ్ కాంత్ రెడ్డిపై మీడియా ముందే బూతులు తిడుతూ, దాడికి యత్నించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో జేష్ఠ విల్లాస్‌లో భయాందోళనలు నెలకొన్నాయి.

## సొసైటీ సభ్యులపై మరిన్ని ఆరోపణలు

విద్యుత్ దొంగతనం కమర్షియల్ మీటర్లు ఉండాల్సిన చోట రెసిడెన్షియల్ మీటర్లు పెట్టి, పెద్ద ఎత్తున విద్యుత్ దొంగతనానికి పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కోల్పోతోందని ఆరోపణలు ఉన్నాయని విల్లా వెనుక వైపు ఉన్న ఒక ఎకరం చెరువు భూమిని అక్రమంగా కబ్జా చేసి, అక్కడ స్విమ్మింగ్ పూల్, ఇతర సదుపాయాలు




ఏర్పాటు చేసుకున్నారని బాధితులు తెలిపారు.

## పోలీసులకు ఫిర్యాదు

ఈ ఘటనలపై ఇరు వర్గాల వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అద్దెదారు దేశ్ కాంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని మీడియా ముందు కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ నూతన కమిటీ

- పెద్దపులి నాగారం అంబేద్కర్ కాలనీలో.. తోట్ల శ్రీకాంత్ ఏకగ్రీవం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంలోనే... అంబేద్కర్ కాలనీలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి శుక్రవారం రోజున నూతన కమిటీ అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అలాగే ఉపాధ్యక్షులుగా.. దార నందు, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము అనిల్, కోశాధికారిగా నత్తి నరేందర్, కార్యవర్గ సభ్యులుగా.. దార సురేష్, దప్పు ప్రశాంత్, కావలి శివాజీ, ఈ యొక్క కమిటీ అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.. ఎన్నుకోవడం జరిగింది అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ పెద్దపులి నాగారం

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్రెడ్డి సూచించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శనివారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసారు. ఈ పథకం కింద ఇళ్లు మంజూరైన అరికుప్పల చిన్న లక్ష్మి, దండగుల వెంకమ్మ అనే నిరుపేద కుటుంబాలకు చెందిన ఇళ్ల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళు ్ల మంజూరైన వారందరూ వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానివారు ఏలాంటి ఆందోళన చెందవద్దని వారికి రెండో విడతలో మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మండల నాయకులు గోపి రాజారెడ్డి, గుర్రం మహేందర్, బాపురపు నరసయ్య, ఏలేటి జలంధర్రెడ్డి, సురకంటి రాజరెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండలం కిష్టంపేట్ గ్రామంలో శనివారం రూ. 5లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారం తో రూ. 5లక్షల నిధులు మంజూరు కాగ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజా చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్ మాజీ సర్పంచ్లు జనా స్వరూప గోపి, సిరిపురపు భారతి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ సారిక గంగాధర్, కార్యదర్శి పెండెం వేణు, నాయకులు,అంజగౌడ్, హైమద్, నారాయణ,,లింగం, గంగారాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో తల్లి పాల వారోత్సవాలు



**నేటి సాక్షి, మెట్ పల్లి :** తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో తల్లిపాల గురించి శనివారం బాలింతాలకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్స్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం అన్ని విధాల శ్రేయస్కారం అని వారికి వివరించారు. ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి ఎలాంటి ద్రవపదార్ధాలు గానీ ఘన పదార్థాలు గానీ ఇవ్వకూడదు అన్నారు. కేవలం తల్లిపాలు మాత్రమే ఆరు నెలల వరకు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, మిషన్ ఆసుపత్రి డాక్టర్ హెప్సిబా, అంగన్వాడీ సూపర్వైజర్స్ ప్రతిభ, శోభారాణి, షమీం అంగన్వాడి టీచర్లు పద్మ, నాజీమా, సుమలత, దీప, భూలక్ష్మి, సరోజ, రాధిక, శ్రీ లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పసరగొండ రవి



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 02:** నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో )గా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పసరగుండ రవి బాధ్యతలు స్వీకరించారు. పసరగొండ రవి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గా నిధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని, మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు సహకరించాలని అన్నారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా విధులు నిర్వహించిన నరసింహమూర్తి పదవి విరమణ చేసి వెళ్లారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్ డెంట్ ఎండి అభిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదామని, జూనియర్ అసిస్టెంట్ శైలేజా, పరం జ్యోతి, టైపిస్ట్ గంగాధర్, ఈ పంచాయతీ ఆపరేటర్ రఘువరన్ పాల్గొన్నారు.

# సర్కారు దవాఖానలో పేషంట్లకు పండ్ల పంపిణీ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మీడియా రిపోర్టర్ శ్రీరాముల శ్రీధర్ రవి వారి వీరి తండ్రి గారైన శ్రీరాముల గోపాల్ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సహకారంతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధు మహేష్ తో పాటు పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాండవులపై పగతో లక్క్యాగృహ దహనం

## ప్రేక్షకులను ఆలోచింపజేసిన వారణావతం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** ఆగస్టు 2: మహాభారత కథలో లక్క గృహ దహనం పాండవులపై పగతో కౌరవులు సాగించిన విధానాన్ని హరికథ భాగవతారిణి జ్యోష్ణా వీనుల విందుగా ఆలాపించారు. రామచంద్రాపురం మండలం ఎన్ ఆర్ కమ్మపల్లి లో నిర్వహిస్తూ ఉన్న 59వ మహాభారత వార్షికోత్సవంలో మూడవ రోజు అయిన శనివారం పగటిపూట మధ్యాహ్నం వారణావతం హరికథ ప్రేక్షకులను ఆలోచింపజేసింది.ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద్ ఆచారి బృందం ద్రౌపతి మాతకు పవిత్ర శుద్ధ జలంతో ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం హరికథ భాగవతారిణి జ్యోష్ణా అన్నదమ్ముల బిడ్డలైన కురుపాండవుల మధ్య ఏర్పడ్డ పోటీ తత్వాన్ని వివరించారు. కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుడు పాండవులను ఏ విధంగానైనా తప్పించాలన్న ఆలోచనతో లక్కతో నిర్మించిన గృహంలో పాండవులకు ఆవాసం కల్పించాడు. అపరాత్రి వేళ లక్క గృహాన్ని అగ్నికి ఆహుతి చేసి పాండవులను సంహరించాలనుకున్నాడు.వేగుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న భీముడు లక్కా గృహంలో తన అన్నదమ్ములతో కలిసి ఉంటూనే రాత్రివేళ అందులో నుంచి తప్పించుకోవటానికి ఒక పెద్ద స్వరంగా మార్గాన్ని ఏర్పాటు చేశాడు.ఓ రాత్రి తన అన్నదమ్ములను నలుగురిని తన తల్లి కుంతీదేవిని మోసుకుంటూ సొరంగ మార్గం నుంచి తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. అడవిలో ఆకులు అలుములను తింటూ కాలం గడుపుతూ ఉండగా ఓ రాత్రి హిడింబి అనే రాక్షసి భీముని చూసి ప్రేమించింది ఈ విషయాన్ని తెలుసుకున్న హిడింబి అన్న హిడింబాసురుడు కోపగించి భీముని సంహరించాలని చూశాడు భీముడి చేతిలో చావు దెబ్బతిని హీడింబాసురుడు మృతి చెందాడు.ఇలాంటి సన్నివేశాలను కనులకు కట్టినట్లు భాగవతారణి మధ్యాహ్నం హరికథ రూపంలో వినిపించారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పౌరాణిక నాటకం రూపంలో వారణావతంను ప్రదర్శించారు.ఆలయ ధర్మకర్త రమేష్ బాబు గ్రామ పెద్దలు అన్ని కార్యక్రమాలను సజావుగా చేరుకున్నట్లు ఏర్పాటు చేశారు. తిమ్మరాజు పల్లి కి చెందిన ఒంటెల సిద్దయ్య,వడమాల పేటకు చెందిన ఢిల్లీ ప్రసాద్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణకు ఉభయ దారులుగా వ్యవహరించారు

# తల్లిపాల తోనే సంపూర్ణ ఆరోగ్యం

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస రెడ్డి




**నేటి సాక్షి - ఆత్మకూర్ :**పిల్లలకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు.తల్లిపాల ప్రాముఖ్యతపై, పాలిచ్చే సరైన విధానం పై గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కలిగించాలని,తల్లిపాల వలన బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది అని ,తల్లిపాలు బిడ్డ త్రాగడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల సరిగా ఉంటుంది అని తెలిపారు. తల్లి బిడ్డను ప్రసవించిన వెంటనే మురు పాలు తప్పకుండా పట్టించాలని,ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందటట్లు చూడాలని అన్నారు.తప్పనిసరిగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని బిడ్డకు మ-ఁరుపాలు అందిటట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి శ్వేత, అంగన్ వాడి టీచర్లు పేరుమాండ్ల దేవమ్మ, పుష్పనిలా, పద్మ, సులోచన, కరుణ, వాణి, శ్రీవిద్య, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరఫరాపై అసత్య ఆరోపణలు

- యూరియా సరఫరాపై అసత్య ఆరోపణలు చేసి బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్




**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (వీఆర్ ధర్మేంద్ర):** ఎమ్మెల్యేసంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు డిమాండ్ కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిపడ చేయడం లేదని ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడు అంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావుతీవ్రంగా మండిపడ్డారు ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రైతులకు యూరియా సరఫరా లో జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తేనే పట్టాదారు పాస్ బుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు పత్రికాముఖంగా చేశారు దీనికి స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నదితెలంగాణ ప్రభుత్వమని అలాగే జింకు కొనుగోలుకు ఏ ఒక్క రైతును కూడా ఇబ్బంది పెట్టడం లేదని ఈ విషయం నిరూపించడానికి తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఈనెల 2న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేసిన విషయం విధితమే అయితే స్థానిక ఎమ్మెల్యే ఈరోజు రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని కృష్ణ రావు అన్నారు ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చ కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ చర్చకు రాకుండా వెళ్ళిపోయాడు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పంట ప్రారంభమైన నాటి నుండి రైతులకు సరఫరా చేసినటువంటి యూరియా కంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 4అంతలఎక్కువ యూరియా సరఫరా చేసిందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కంటే ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం 2166 టన్నుల యూరియా అదనంగా సరఫరా చేసిందని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కోతవిధిస్తుందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి తో రైతులకు సరిపడా యూరియా అందించిందని అన్నారు ఒక రాష్ట్ర ప్రభుత్వం సొంత బడ్జెట్ నుండి 21 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసింది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు దీంతోపాటు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా అందజేసిందని అన్నారు అలాగే రేషన్ కార్డులు అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని దీంతోపాటు ధనవంతుడు బీదవాడు అనే తేడా లేకుండా ధనవంతుడితో సమానంగా బీదవాడు భోజనం చేయాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు అలాగే రేషన్ కార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చిందని ఈ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచిందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నదని దీంతో బెంబేలెత్తిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఏమాత్రం అవగాహన ఎమ్మెల్యే సంజయ్ కి లేదని నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే ఉంటాడని కేవలం ఒక్క వారం రోజులు నియోజకవర్గం లో ఉంటాడని ఆ వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి తెల్లవారితే హైదరాబాదు చేరుతాడు అని అన్నారు మెట్పల్లిలోనే ఉంటానని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాట ఇచ్చి నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే గడుపుతున్నాడని అన్నారు ఇది ప్రజలు గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని ఆయామండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మాజీ జడ్పిటిసిలు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



## అఖిల పక్ష పార్టీలు ప్రజా సంఘాల తీర్మానం

**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (వీఆర్ ధర్మేంద్ర ) :** కురుట పట్టణంలోని కోట,గడి బురుజుల యొక్క గ్రామ కుంటనాకు చెందిన భూములను, భూ కబ్జాల నుండి కాపాడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు శనివారం రోజున కురుట్ల డివిజన్ లోని ప్రభాకర్ భవనంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని సమావేశం సుతారి రాములు గారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ గడి బురుజు ఆభది స్థలం 3-21 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం గతంలో మునిసిపల్ కౌన్సిలర్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్ కు లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారు, గతంలో గడి బురుజుల చుట్టూ 300 మీటర్ స్థలాన్ని వదిలీ పెట్టి , ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన బలపరచడమైనది, అట్టి నిబంధనలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించడం అయినది. విక్కీ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ గారికి , గౌరవ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ గారికి, శాసనసభ్యుడు సంజయ్ గారికి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి సభ్యులు జువ్వాడి నర్సింగ్ రావు గార్ల, దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకొని ఆ గ్రామ కంఠస్థల భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశంలో CPI చెన్న విశ్వనాథ్, CPM జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్, Cpi(ml) చింత భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకుడు వేగ్యారపు మురళి,BRS నాయకుడు అన్వర్ ,TDP నాయకుడు గజ్జెలి రాజ గణేష్, SP రాష్ట్ర కార్యదర్శి ముజాయిత్, తెలంగాణ గిరిజన సంఘం TGS జిల్లా కార్యదర్శి మహిపాల్ నాయక్, CPI సీనియర్ నాయకుడు మౌలానా, రామీల రాంబాబు, CPM జిల్లా కమిటీ సభ్యుడు కుంచం శంకర్, ఎల్లా పోశయ్య, BRS నాయకుడు భూపల్లి నగేష్,CPI(MI మాస్ లైన్

# స్నేహం ఎంతో మధురం భావం

## భాష్యం స్కూల్ గుంటూరు జోనల్ అధికారి హృదయరాజు



**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్ ) ఆగస్టు :** స్నేహం ఎంతో మధురమైనదని అటువంటి స్నేహానికి విలువ కట్టలేని అభిమానమైన ఆప్యాయతలు కలిగి ఉంటాయని భాష్యం స్కూల్ గుంటూరు జోనల్ అధికారి హృదయరాజు అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాపట్ల పట్టణంలోని భాష్యం పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత ఘనంగా స్నేహితుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ చిన్న పిల్లలకు స్నేహం అనే గొప్ప పరిచయాన్ని చిన్ననాటి నుంచే వివరిస్తే వారి జీవితాంతం స్నేహమనే గొప్ప విషయాన్ని గుర్తుంచుకొని ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ స్నేహాల విలువను పెంచుతారన్నారు. స్నేహం అనే పేరులోనే సహాయం చేసే మానవతా విలువలు కూడిన పదాలు ఉన్నాయని అటువంటి విలువ కట్టలేని స్నేహాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు స్నేహితులకు గ్రీటింగ్ కార్డులను ఒకరికొకరు అందిపుచ్చుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్లను స్నేహితుల చేతులకు కట్టి వారి స్నేహ భావాన్ని పంచుకున్నారు. భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటపాటల పోటీలు నిర్వహించి వారిలో ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ జి కృష్ణారెడ్డి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులతో పాటు,ఇన్చార్జి స్వాతి ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
3 ఆగస్టు 2025


# నిధులు రాక... బీటీ రోడ్డు బోల్తా

## పట్టించుకోవాల్సిందిగా మాజీ సర్పంచులు విజ్ఞప్తి

- ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే వీరన్నపల్లి గ్రామం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో... కల్వకుర్తి ఎమ్మెల్యేకు మాజీ సర్పంచుల వినతి.... దొంగరోడు నుండి వయ వీరన్నపల్లి మీదుగా గట్టు ఇప్పలపల్లి వరకు నాలుగు కిలోమీటర్లు గత ప్రభుత్వంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మూడు కోట్ల రూపాయలు బీటీ రోడ్డు కు సాంక్షన్ కావడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు కూడా చేపట్టలేదు మీరు గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో నేను గెలవగానే వీరన్నపల్లికి బీటీ రోడ్డు వేస్తానని ప్రజలందరి సమక్షంలో చెప్పడం జరిగింది మిమ్మల్ని కూడా చాలాసార్లు మా గ్రామ పెద్దలతోటి యువకులతోటి మిమ్మల్ని కలసి విన్నవించు కున్న ఎలాంటి ఫలితం లేదు మా వీరన్న పల్లి గ్రామం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మీ సొంత గ్రామమైన ఖానాపూర్ గ్రామానికి కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు కూడా ఎమ్మెల్సీగా ఉన్నారు అప్పుడు కూడా చెప్పినారు





మీరు వీరన్నపల్లికి బీటీ రోడ్డు సాంక్షన్ అయ్యిందని మరి వచ్చిన రోడ్డు ఎక్కడ పోయిందో మీరు చెప్పాలి ఎమ్మెల్యే అన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారు వచ్చిన రోడ్డు మాత్రం ఎందుకు వేయలేదు దానికి మీరే సమాధానం చెప్పాలి ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే ఉంది మా వీరన్న పల్లి గ్రామం

# రైతు ఆనందంగా ఉంటేనే..రాష్ట్రం సస్యశ్యామలం

- వైసిపి రైతులను నిర్లక్ష్యం చేసింది
- సబ్సిడీ యంత్ర పరికరాలని నిలిపివేశారు
- బర్లీ పొగాకు రైతులకు అండగా నిలిచాం
- రైతు భరోసా ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పర్చూరు) ఆగస్టు 02 :** రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉ ంటుందని, రైతుకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం పర్చూరు వ్యవసాయ మార్కెట్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అద్భుత పథకానికి రూపం ఎన్నికల సమయంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోడీ ఈనాడు నెరవేర్చారన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలను పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 మొత్తం ఏడాదికి 20వేల చొప్పున ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈరోజు 4685838 రైతు ఖాతాల్లోరూ .3174 కోట్లు జమ చేయడం జరుగుతుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 37,861 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 26,19,000.00 కోట్లు జమ కానున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతన్న తీవ్ర



నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. సబ్సిడీపై యంత్ర పరికరాలు బిందు సేద్యం , రైతు రధాలు అన్నిటిని నిలిపివేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందని సబ్సిడీ యంత్ర పరికరాలు డ్రోన్లు, విత్తనాలు అందిస్తుందన్నారు. కష్టాల్లో ఉన్న పొగాకు మామిడి కోకో రైతులకు ఆదుకొని భరోసా ఇచ్చిందన్నారు. రైతులు పొగాకు పంటను వేయవద్దని ప్రత్యామ్నాయ పంటల వైపు కదలాలన్నారు. ఎన్నో ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీని నెరవేర్చామన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కాలవల్లో చివర భూములకు సాగునీరు అందిన పరిస్థితి లేదని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ఎస్పి కొమ్మమూరు కాలువలను ఆధునికరించి చివరి భూములకు నీళ్లు అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. పొగాకు పంటను కొనుగోలు చేసేందుకు టొబాకో బోర్డు ముందుకు వచ్చింది అన్నారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్బందుల్లో ఉన్న బర్లీ రైతుల ను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసోపిత నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. రైతులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు సెనగ మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేయాలని ప్రభుత్వం మద్దతు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ డ్రోన్ ను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పంటలు, చిరుధాన్యాలను ఎమ్మెల్యే తిలకించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి లవన్న, ఏడిఏలు ప్రవీణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ పథకం - అన్నదాత సుఖీభవ

- మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి

**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం) ఆగస్టు 02 :** రైతు సంక్షేమ పథకం అన్నదాత సుఖీభవ అంటే రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అని డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి అన్నారు.బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం రైతు భరోసా కేంద్రం నందు స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2025లో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ 'అన్నదాత సుఖీభవ పథకం' ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ప్రాధాన్యమైన అన్నదాత సుఖీభవ పథకం ఈరోజు ప్రారంభోత్సవం చేయటం చాలా సంతోషకరం. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు పక్షపాతి, మన స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రైతు బిడ్డ ఈ పథకం కింద ప్రధానంగా రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక సహాయం అందించడం, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, పంటల విక్రయానికి సులభతరం చేసే విధానాలు అమలు



చేయడం ప్రధాన లక్ష్యం. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడికి కావలసిన మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ పథకం లక్ష్యాలు:రైతుల ఆర్థిక భద్రతను మెరుగుపరచడం.రైతులు నష్టపోకుండా, పంటల వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం అందించడం. వ్యవసాయ ఉత్పత్తులను మెరుగుపరచి, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ శక్తి పెంచడం.రైతుల రు-ణభారాన్ని తగ్గించడం.వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమారి,గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన-గన్నేరువరం ఏవోతో వాగ్వాదం



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలోని గ్రోమోర్ షాప్ వద్ద శనివారం రైతులు ఆందోళనకు దిగారు. యూరియా పంపిణీ చేయాలని గ్రోమోర్ షాప్ నిర్వాహకులు, ఏవో కిరణ్మయితో వాగ్వాదానికి దిగారు. యూరియ కోసమని గ్రోమోర్ షాప్ కు వస్తే లిక్విడ్ పదార్థాలు కొంటేనే యూరియ ఇస్తామని నిర్వాహకులు కోర్రిలు పెడుతున్నారని, స్టాక్ వున్నా లేదని చెప్పుతున్నారన్నారు. బ్లాక్ లో అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారని, అధికారులు నిర్వాహకులు కుమ్మకై రైతులను ఇబ్బంది పెడుతున్నారని మూడు రోజులుగా తిరుగుతున్న ఒక్క యూరియ బస్తా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ లో అమ్మడం వలన రైతులపై అదనపు భారం పడుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కోసం రైతులను ఇబ్బంది పెడుతున్న గ్రోమోర్ షాపును వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు, ఏవో కిరణ్మయి రైతులతో మాట్లాడారు. రైతులకు సమస్య రానివ్వకుండా చర్యలు తిసుకుట్టమని రైతులు ఆందోళన చెందవద్దని సముదాయించారు.

# జవాన్, కిసాన్ కే బిజెపి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

## బీజేపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** దేశానికి రక్షణగా ఉండే జవాన్ కు దేశానికి అన్నం పెట్టే కిసాన్ కి బిజెపి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. శనివారం 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందన వారణాసి నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 2 :** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు సిసి రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణలి ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డుకు కావలసిన క్యూరింగ్ ని అదే విధంగా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, భాస్కర్ గుప్త, అనిల్, గోపాల్ రెడ్డి, దర్శన్ రెడ్డి, రుమీ, సునీత, భువన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

## ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 2 :**ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్,శాంతి నగర్, పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సీసీ రోడ్ల మరామ్మతులకు రూ. 1కోటి 82లక్షలు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీ లో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,న్యూ విజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ ,అక్కు రవి ,టి శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి రాజు చారి, మహేందర్ ,టి విజయ్ సింగ్ . ఏం సత్యనారాయణ చారి . ఎం సుధాకర్ రెడ్డి శ్రీనివాసు చందు విమల్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

- రైతుకు దన్నుగా కూటమి ప్రభుత్వం
- అన్నదాత సుఖీభవా..పథకానికి శ్రీకారం
- సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపుతున్న వైనం ...
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) చిత్తూరు (ఢిల్లీ) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.., అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సు-ఖీభవా పథకాన్ని అమలుపరచి అన్నదాతకు దన్నుగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఏ.పీ సర్కార్ కృషిని ఓ ప్రకటనలో కొనియాడారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవా -పీ.యం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం పై హర్ష వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా-పి.యం.కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టి, రైతన్నల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని నిరూపించారని తెలిపారు. ఇది మా ప్రభుత్వ దార్శినికతకు నిదర్శనమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా పెట్టుబడి నిధి కింద ఏటా మూడు విడతలుగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, రైతులను ఆదుకునే దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని సుమారు 46,86 లక్ష మంది అన్నదాతలకు 3,174,43 కోట్ల రూపాయలను జమ చేయడం హర్షనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల విషయంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు.., సత్ఫలితాలు ఇచ్చాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., రైతన్నల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఐక్యమత్యంగా ప్రజలకు చేరువ చేయాలని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ఆపాలి



- ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి
- ఆగస్టు 5వ తేదీ ధర్నాలు జయప్రదం చేయండి

**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (చీరాల ) ఆగస్టు 02 :** కరెంట్ స్మార్ట్ మీటర్లను బిగించుటను వ్యతిరేకిస్తూ, పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ ఆఫ్ ఛార్జీలు రద్దు చేయాలని చీరాల ముత్యాల పేటలో ఉన్నటువంటి సీనియార్ సిటిజన్ ఆఫీస్ లో వామపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొని బలహీనవర్గాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోసాల ఆశీర్వాదం, ఏఐటీయూసీ చీరాల కార్యదర్శి బాసి పైడియ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించాలని చెప్పేసి ఆనాటి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పద్ధతిలో ఆనాడు ఉన్నటువంటి ప్రతిపక్షం ఈనాడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే వెంటనే పగలగొట్టండి మేము ఉన్నాం అని చెప్పేసి ఆనాడు ప్రజలకు అభయం ఇచ్చినటువంటి తెలుగుదేశం ఈనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవే స్మార్ట్ మీటర్లను బిగించండి అని చెప్పటం దుర్మార్గం మాటతప్పం మడం తిప్పుమని చెప్పి అబద్ధం చెప్పటం ఒక కూటమి ప్రభుత్వంకే దక్కిందని అన్నారు.స్మార్ట్ మీటర్ వల్ల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, గుడిసెల్లో ఉండే పేద ప్రజలు ఎక్కడో పని చేసుకుంటున్నారు వారికి రీఛార్జ్ అయిపోతే అవగాహన లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పుడు ఉన్నటువంటి మీటర్లు వెయ్యి రూపాయలు కరెంట్ బిల్లు వస్తే స్మార్ట్ మీటర్లు పదింతల ఎక్కువగా కరెంట్ బిల్లు వస్తుందని కమ్యూనిస్టులు, ప్రజా సంఘాలు ప్రజలకు తెలియజేయడం వల్ల దీని ప్రజలందరూ గమనించి స్మార్ట్ మీటర్లను ఉన్నవాళ్లు తీసేసి పాత మీటర్లనే బిగించిన సందర్భాలు ఉన్నాయని, విద్యుత్ శాఖ మంత్రులు ఇంటి యజమానులకు ఇష్టం ఉంటేనే స్మార్ట్ మీటర్లు బిగించమన్నా ఇక్కడ ఉన్నటువంటి అధికారులు అవేమీ లెక్క చేయకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ ఎస్టీ మైనారిటీ బలహీన వర్గాల పేద ప్రజలను బెదిరించి మరి స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని ఇది దుర్మార్గమని అన్నారు. 5 న జరిగే స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని చేస్తున్న ధర్నాకు ప్రజలు వేలమంది పాల్గొని ఇలాంటి ప్రభుత్వం చేసే మోసాలను ఎండ కట్టాలని కోరుతున్నానని అన్నారు. బలహీన వర్గాల సమాక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోసాల ఆశీర్వాదం మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు పు. ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి, కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నదని, ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు, విధానం మార్పు అని అన్నారు. ఎరుకుల హక్కుల నాయకులు ధర్మ మోహన్ కుమార్ మాట్లాడుతూ చిన్న మధ్య తరగతి వ్యాపారులు పరిశ్రమలు దెబ్బతింటున్నాయని, మూతపడుతున్నాయని, ఉపాధి కోల్పోతున్నారని, అభివృద్ధి కుంటూ బడుతున్నదని అన్నారు.సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడుతూ 1,750 కోట్లు లంచాలు ఇచ్చి ఈ ఒప్పందం చేసుకున్నారని అమెరికా కోర్టులో సాక్షోజారాలతో కేసు నమోదయింది, ఈ ఒప్పందం తప్పని నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నాడు హైకోర్టులో కేసు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య నాయకులు మాచర్ల మోహన్ రావు, సిపిఐ సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు,మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, సిపిఐ చీరాల నియోజకవర్గ కార్యదర్శి ప్రకాష్ బాబు, సిపిఐ(ఎం) చీరాల డివిజన్ కార్యదర్శి బాబురావు,మని బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ


## పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఈ నెల. 9 వ. రోజున జరగబోవు రక్షాబంధన్ ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు. అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిపోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పెమ్మసానితో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల జిల్లా) ఆగస్టు 02 :** కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రితో చర్చించారు. ప్రధానంగా గుంటూరు నుంచి ఎన్ జి పాడు వయా పర్చూరు ఇంకొల్లు ఓల్డ్ మద్రాస్ రోడ్డు 83 కిలోమీటర్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికే ఈ రహదారి అభివృద్ధి కోసం కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశానని ఆయన సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గుంటూరు ఛానల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారని కొనియాడారు. పర్చూరు వరకు గుంటూరు ఛానల్ పొడగింపు పనులు చేపట్టేలా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

# బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకం

## జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్లజిల్లా) ఆగస్టు 02 :** ప్రముఖ రంగస్థల నటుడు, సామాజిక సంస్కర్త బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకొని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, , ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, తహసీల్దార్ షేక్ షాలీమా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కేవలం నటుడేగాక సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన కళాకారుడని పేర్కొన్నారు. భావోద్వేగాలకు, వాస్తవికతకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన నాటకాలు సమాజాన్ని చైతన్యపరిచేలా ఉన్నాయని కొనియాడారు. కళను వినోదంగా కాకుండా సామాజిక మార్పు కోసం వేదికగా వాడిన ఘనత రాఘవదేనన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్య ఇన్ఫ్రా డెవలప్మెంట్ ను ప్రారంభించిన ఎంపీ ఈటల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 2 :** శనివారం ఉప్పల్ భగాయతు లో భవిష్య ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ రెండవ బ్రాంచ్ ఆఫీస్ కార్యాలయమును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు, భవిష్య ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నాగపురి రాజు గౌడ్ మాట్లాడుతూ సమస్త స్థాపించిన రెండు సంవత్సరాల కస్టమర్ కి అందుబాటు ధరలలో ప్లాట్లను అందిస్తూ ప్రాజెక్టులు ఫుల్ డెవలప్మెంట్ లో చేస్తూ కస్టమర్లు కావలసిన విధంగా ప్రాజెక్టును రూపొందిస్తూ ప్రైమ్ లొకేషన్ అందుబాటు ధరలలో అందిస్తూ రెండు సంవత్సరాల లో ఎన్నో ప్రాజెక్టులు కంప్లీట్ చేసిన నని అన్నారు రాబోయే కాలంలో ఇంకా ప్రాజెక్టు చాలా వెల్ డెవలప్డ్ చేస్తూ సామాన్య ప్రజలకు అందుబాటులో అందిస్తామని అన్నారు ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని సామాన్య పేద ప్రజలకు అందుబాటులో ధరలను ఏర్పాటు చేసి అభివృద్ధి వారికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నాగోల్ కార్పొరేటర్ సురేందర్ యాదవ్ ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మారెడ్డి తెలంగాణ సంపత్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్ కార్యదర్శి తీగల విట్టల్ ముదిరాజ్ దువ్వల రమేష్ ఆడెపు రమేష్ కంపెనీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరాహార దీక్షకు తరలిరండి

## యూపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ విజేందర్ సాగర్.

## గద్వాల జాగృతి నాయకులు ధర్మ నందన,గాజుల మహేష్




**నేటి సాక్షి న్యూస్గద్వాల:** బీసీ రిజర్వేషన్లు అములుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని యునైటెడ్ పూలే కో కన్వీనర్ విజయేందర్ సాగర్ విమర్శించారు. గద్వాల హరిత హొటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 4,5,6 వ తేదీలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 72గంటల నిరాహర దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి సంబందిచిన గోడపత్రికలను శుక్రవారం నాడు విడుదల చేశారు. ఈ దీక్షకు గద్వాల జిల్లాలోని బీసీలు అందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో యుపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ విజేందర్ సాగర్, నాయకురాలు కె. అనుష, నాయకి ధర్మ నందన, ఎన్.మళికార్జున, తిమ్మారెడ్డి,చిన్న రంగారెడ్డి, గాజుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
3 ఆగస్టు 2025


# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందిస్తాం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**నేటి సాక్షి, వెల్గటూర్ (జగదీశ్వర్) :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం రోజున నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కలిసి పాల్గొని వెల్గటూర్ మండలానికి మంజూరు అయిన 883 కొత్త రేషన్ కార్డులను మరియు ఎండపెల్లి మండలానికి మంజూరు అయిన 686 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 37 లక్షల రూపాయలు విలువ గల 37 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను,15,25,500 రూపాయల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.తదుపరి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో మంత్రి పాల్గొని వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి,ఆరు నెలలు నిండిన అంగన్వాడీ పిల్లలకి అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని,సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి ,మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు,అభివృద్ధి పనులు చేపడుతున్నదని, రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,గత ప్రభుత్వ హయం నుండి ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల నెరవేరిందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని,ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని, వివరాలను పరిశీలించి అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారనీ,కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగంవంతం చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



- **చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశురాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు,జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల మహేష్, యాత్ర బృంద సభ్యులు పుల్లెంల శ్రీకర్, వి. మహేష్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్, పోకుల శశిధర్, బొడ్డుపల్లి నరేష్, రాజేష్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 2 :** రామంతపూర్ డివిజన్లోని వెంకట్ సాయి నగర్, సత్యా నగర్, రామ్ శంకర్ నగర్లలో శివరేజ్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని, కోటి రూపాయల నిధులతో శివరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. తమ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా శివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్ బాగాయత్ ప్రాంత ప్రజలు, ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కృషి ఎంతో ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ, ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయనీ, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు గడ్డం సాయి కుమార్ బి ఆర్ ఎస్ ప పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బోసాని పవన్ ,ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, సంతోష్ గుప్తా, కుమార్ స్వామి, నారాయణదాసు, వేముల తిరుపతయ్య, పడిగం నాగేష్, అల్లాడి నిరంజన్, కల్మకల లింగం, బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి, తమ్మలి రవి, పర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్యాండ్ మహేష్ కుటుంబానికి అండగా ఉంటా



- **మహేష్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన పరమేశ్వర్ రెడ్డి**

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 2 :** ఉప్పల్ లోని ఇందిరానగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బ్యాండ్ మహేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్, పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మహేష్ కు కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా పరమేశ్వర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గురించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఉండే మహేష్ కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులను పరమేశ్వర్ రెడ్డి ,ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ఓదార్చారు. తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో మహేష్ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించినట్టుగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

# ముకట్రావుపేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత సాయి సమావేశం



**నేటి సాక్షి, వెల్గటూర్ (జగదీశ్వర్) :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముకుట్రావుపేట గ్రామంలో మాజీ మంత్రి కొప్పులఈశ్వర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది గ్రామానికి శాశ్వత అభివృద్ధి కావాలంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలవాలి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పొందిన అభివృద్ధి ఫలితాలు 24 గంటల వ్యవసాయ కరెంట్,పల్లె ప్రకృతి వనాలు,స్మశాన వాటికలు,సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి కోసం మిషన్ భగీరథ అన్ని పథకాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగింది ప్రజల బాధ్యతను మన బాధ్యతగా స్వీకరించాం అయితే ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు పోతుందో తెలీదు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి రైతులకు ఎన్నో ఇబ్బందులు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో మన గ్రామాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, యువత భవిష్యత్తుకు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి ఓటు వేయడం ద్వారా మన గ్రామాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్దాం మనమే మార్పు మనమే అభివృద్ధి కొనసాగింపు చేద్దాం ఈ కార్యక్రమంలో మండల నాయకులు, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, ముల్కల్ల గంగారాం, మూగల సత్యం, పెద్దూరి భరత్, రామిళ్ళ సనీల్, కుశనపల్లి రవి, గాజుల భానేష్, కునమల్ల లింగయ్య, కొప్పుల విద్యాసాగర్, గారు మరియు గ్రామ నాయకులు, యాగండ్ల తిరుపతి, కారుకూరి చిన్నయ్య, నస్పూరి చారి, యాగండ్ల మల్లేష్, కరిడే శేఖర్, .రవీందర్, యాగండ్ల మహేష్,. నరేందర్, కొప్పుల ప్రసాద్, తరాల రమేష్, కొప్పుల విజయ్, కొప్పుల రత్నం, దావుల తిరుపతి, కూస తిరుపతి, అరిగెల చిన్నయ్య, దాసరి హరీష్, బండారి బొందయ్య, మల్యాల అంజి, కూస మహేష్, పోరండ్ల రవి, బండే పోషమల్లు, అంకతి శ్రీనివాస్, ఘర్షకుర్తి పోశయ్య, కొప్పుల ఏలియా, దావుల తిరుపతి, కాసం వెంకటేష్, భీమయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ- పీ.యం కిసాన్ పథకం

## మొదటి విడత కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పాకాల మండలంలో 5029 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పీ.ఎం కిసాన్ పథకం కింద మూడు కోట్ల 52 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ శుభం బన్సల్ పాకాల, ఆగస్టు 2: పాకాల మండలం లో మూడు కోట్ల 52 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద 5029 మంది లబ్ధిదారుల రైతులకు వారి ఖాతాలో జమ చేస్తున్నామనీ, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్ తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండపం కే వడ్డేపల్లి లో రైతు సేవ కేంద్రంలో నందు అన్నదాత సుఖీభవ పీ.ఎం కిసాన్ మొదటి విడత పథకాన్ని జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్,జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి,టిడిపి నేత బొల్లినేని మహేష్ కుమార్,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి తో కలిసి ప్రారంభించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..పాకాల మండలం లో మూడు కోట్ల 52 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద 5029 మంది లబ్ధిదారుల రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన రైతులకి వెబ్లాండ్ లో ఆధార్ అనుసంధానం లేని వాటికి NPCI లింకు లేని వారు లింక్ చేసుకోవాలని తెలిపారు. మ్యుటేషన్ సంబంధించిన పనులను త్వరితగతన పూర్తిచేయాలని అర్హులైన లబ్ధిదారుల రైతులకు లబ్ధి చేకూర్చేలా చూడాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు.మండలంలో లబ్ధిదారులైన ఏ రైతు కూడా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందలేదని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్,వ్యవసాయ అధికారి కుమారి, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.